క్లుప్తంగా

మూఢ నమ్మకాలను వీడాలి



బాల్కొండ: సమాజంలో మూఢనమ్మకాలను వీడాలని ముప్కాల్ ఎస్సై భాస్కరచారి అన్నారు. ముప్కాల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో ఆయన విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మహిళల భద్రత కోసం షీటీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏఎస్సై సురేశ్, కళాబృందం సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన రోడ్డు పరిశీలన



పెర్కిట్(ఆర్మూర్): ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో కొట్టుకుపోయిన రోడ్డును ఆర్అండ్‌బీ డీఈ నాందేవ్ శుక్రవారం పరిశీలించారు. గోవింద్‌పేట్ నుంచి సాహెబ్‌పేట్ వరకు డబుల్ రోడ్డును నిర్మించనున్నారు. ఈ నెల 5న రోడ్డు నిర్మాణ కాంట్రాక్టు టెండరు ప్రక్రియ నిర్వహించనున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్



బోధన్ రూరల్: మండలంలోని ఊట్‌పల్లిలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యాలన్నారు. నాయకులు గంగాశంకర్, పాషా, నాగేశ్వర్ రావు పాల్గొన్నారు

ఎన్డీఎస్ఎల్ కార్మికుల సమస్యను పరిష్కరించాలి



బోధన్: ఎన్డీఎస్ఎల్ కార్మికులకు రావాల్సిన బకాయి వేతన సమస్యను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కార్మిక సంఘ నాయకులు కోరారు. పట్టణంలోని షుగర్ ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 28వ రోజు కొనసాగాయి. కార్మికులు మంగీయా, అన్వర్‌మియాలు పాల్గొన్నారు.

పెరిగిన ధరలను తగ్గించాలి



వర్ని: పెరిగిన ధరలను తగ్గించి పేదలను ఆదుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం మోస్రా తహసీల్దార్ శ్రీకాంత్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. దేశంలో పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేసి, కేంద్ర ప్రభుత్వం పేదలను ఆదుకోవాలన్నారు. నాయకులు నన్నేసాబ్, సత్యనారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పశువులకు టీకాలు



మాక్లూర్: మండలంలోని ఒడ్డెట్‌పల్లి, ముత్యంపల్లి గ్రామాలలో శుక్రవారం పశు వైద్య సిబ్బంది పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. మండల పశు వైద్యాధికారులు ఉమా సహేర్, కిరణ్‌దేశ్‌పాండే, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యం, సిబ్బంది ఉన్నారు.

రుద్రూర్: పోతంగల్ మండలం కొడిచర్ల గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాలను పశు వైద్య సిబ్బంది వేశారు. మండల పశువైద్యాధికారి సురేశ్‌కుమార్, సర్పంచ్ పుష్పలత, సిబ్బంది సుధీర్,గోపాల మిత్రులు పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లల విడుదల

బాల్కొండ: మండల కేంద్రంలోని ఊర చెరువులో శుక్రవారం ప్రభుత్వం సరఫరా చేసిన చేప పిల్లలను సర్పంచ్ బూస సునీత చెరువులోకి విడుదల చేశారు. ఎంపీడీవో సంతోష్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు, మత్స్యకారులున్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

- ఉపాధ్యాయ సంఘాల డిమాండ్
- నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన



మోపాల్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్)/ధర్పల్లి/సుభాష్‌నగర్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం తీసుకురావాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా శుక్రవారం జిల్లాలోని పలు మండలాల్లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. మోపాల్‌లో పీఆర్టీయూ సంఘ నాయకులు తహసీల్దార్ ఖాజా ఖుద్బుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో జాక్టో చైర్మన్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, సంఘ సభ్యులు నల్లబ్యాడ్జీలు ధరించి ఏవోకు వినతిపత్రం అందజేశారు. ధర్పల్లిలో పీఆర్టీయూ, తపస్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వేర్వేరుగా తహసీల్దార్ మాలతికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం తక్షణమే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్‌చేశారు.





ధర్పల్లిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు.. నగరంలో..



మోపాల్‌లో..

'మేరీ మాటి–మేరా దేశ్'లో భాగస్వాములు కావాలి





నగరంలో మట్టి సేకరిస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: ప్రతిఒక్కరూ మేరీ మాటి–మేరా దేశ్' కార్యక్రమంలో భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం ఆయన నగరంలోని 34వ డివిజన్‌లో ఇంటింటికీ తిరుగుతూ మట్టి సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని నలుమూలల నుంచి 7500 కలశాల్లో మట్టిని అమృత కలశ యాత్ర పేరుతో ఢిల్లీకి తీసుకెళ్తున్నారని తెలిపారు. మట్టితోపాటు మొక్కలను తీసుకెళ్తున్నారన్నారు. పవిత్రమైన మట్టితో ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక స్తూపం, పక్కనే అమృత వాటికను నిర్మిస్తున్నారన్నారు. ప్రతి భారతీయుడు ఈ మహాయజ్ఞంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు రోషన్‌లాల్ బోరా, బంటు ప్రవీణ్, పవన్, వనిత సురేష్, మల్లేష్ గౌడ్, రాజేందర్, హరీష్ రావత్, సంజయ్ పురోహిత్, ఆనంద్ పాల్గొన్నారు.

44వ డివిజన్‌లో..

నగరంలోని 44వ డివిజన్‌లో మేరీ మాటి.. మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య మట్టిని సేకరించారు. నాయకులు న్యాలం రాజు, శీల శ్రీనివాస్, బద్దం కిషన్, ఖైజర్, శ్రీనివాస్, నరేష్, నర్సింగ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన



మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లిలో గల ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో శుక్రవారం మహాలక్ష్మి అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త నర్సింహారెడ్డి, వేద పండితులు రోహిత్‌కుమార్ ఆచార్య, సంపత్‌కుమార్ ఆచార్య, ఆలయ కమిటీ సభ్యులు నరాల సుధాకర్, రవీందర్‌యాదవ్, నర్సారెడ్డి, సాయిలు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

నిజామాబాద్‌అర్బన్: నగరంలో ఈనెల 5నుంచి నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ మహా సభలను జయప్రదం చేయాలని నగర కమిటీ అధ్యక్షుడు విశాల్ పిలుపునిచ్చారు. నగరంలోని ఐటీఐ కళాశాలలో శుక్రవారం సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాసభల్లో గత కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు గణేష్, ఉద్ధవ్, శివ తదితరులు పాల్గొన్నారు .

మైనారిటీ రుణాల మంజూరులో అవకతవకలు



మాట్లాడుతున్న కాంగ్రెస్ మైనారిటీ నాయకులు

ఖలీల్‌వాడి: జిల్లాలోని మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణాల మంజూరులో అవకతవకలు జరిగినట్లు మైనారిటీ కాంగ్రెస్ నేత సయ్యద్‌ఖైసర్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 7వేల మంది మైనారిటీలు రుణాలకు దరఖాస్తులు చేసుకున్నారని అందులో 256 మందికి మాత్రమే రుణాలు మంజూరు చేశారన్నారు. ఇందులో 190 మంది లబ్ధిదారులకు రూ.లక్ష చొప్పున ఇచ్చారని రూ. 2లక్షల రుణాలకు చెందిన లబ్ధిదారులకు అందించలేరని తెలిపారు. బీఆర్ఎస్, ఎంఐఎం నేతలు కుమ్మక్కై తమకు అనుకూలంగా ఉన్న వారికి రుణాలు ఇప్పించుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి అర్హులకు రుణాలు ఇవ్వాలని కోరారు.

రూరల్ అభ్యర్థిగా బాలరాజు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఆలిండియా జై హింద్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా న్యాయవాది బాలరాజు నాయక్ పేరును పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దశరథ రామ్ రెడ్డి శుక్రవారం ప్రకటించారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో, 2020లో ధర్పల్లి జెడ్పీటీసీ స్వతంత్ర్య అభ్యర్థిగా బాలరాజు నాయక్ బరిలో నిలిచారు. జిల్లా కోర్టులో న్యాయవాదిగా, బార్ అసోసియేషన్ గ్రంథాలయ సెక్రటరీగా సేవలు అందిస్తున్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని బాలరాజు నాయక్ ప్రజలకు హామీనిచ్చారు.

సస్యరక్షణ చర్యలు పాటించాలి





హున్సాలో సోయా పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు.. ఫత్తేపూర్‌లో మాట్లాడుతున్న అధికారులు

బోధన్: పంటల సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. సాలూర మండలంలోని హున్సా, ఖాజాపూర్ గ్రామాల శివారులో చెరుకు, సోయా చిక్కుడు పంటలను శుక్రవారం వారు పరిశీలించారు. చెరుకు పంటకు కాండం తొలుచు పురుగు, పసుపు ఆకు తెగులు, వడలు తెగులు సోకినట్టు గుర్తించామని, సస్యరక్షణకు రైతులకు సూచనలు చేశామని శాస్త్రవేత్తలు తెలిపారు. శాస్త్రవేత్తలు రాకేష్, సాయిచరణ్, కృష్ణచైతన్య, నరేందర్, రైతులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై శిక్షణ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ గ్రామంలో శుక్రవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి సుమన్ మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. సాగులో సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మీ, ఎంపీటీసీ హన్మాండ్లు, సొసైటీ చైర్మన్ శ్రావణ్‌రెడ్డి, ఏఈవో నరేష్, ప్రీయునిక్ ఆయిల్‌పామ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'సూపర్ ఉమెన్'లో జిల్లావాసి



నిజామాబాద్‌నాగారం: ఓటీటీ ఫ్లాట్‌ఫాం ఆహాలో నిర్వహించిన 'సూపర్‌ఉమెన్' ప్రోగ్రాంలో నగరంలోని 9వ డివిజన్‌కు చెందిన లతా దేవేందర్ ఎంపికయ్యారు. ఇందులో ఆమె సూపర్‌ఉమెన్‌గా బహుమతి అందుకున్నారు. ఈసందర్భంగా శుక్రవారం కార్పొరేటర్ సాదు సాయివర్ధన్, కాలనీవాసులు ఆమెను సత్కరించారు.

ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న ఆర్డీవో వినోద్ కుమార్

పెర్కిట్(ఆర్మూర్): 18ఏళ్లు నిండిన యువతీయువకులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆర్డీవో, ఓటరు నమోదు అధికారి వినోద్ కుమార్ సూచించారు. ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు శుక్రవారం ఆర్డీవో ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబరు 2, 3 తేదీల్లో రెండు రోజులపాటు పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే బీఎల్‌వో, తహసీల్దార్ కార్యాలయంలో సైతం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ విజయ్‌కాంత్ రావు, ఆర్ఐ అశోక్ సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వజ్రోత్సవాల ముగింపుసభకు తరలిన ప్రజాప్రతినిధులు



కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు

నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు కార్యక్రమానికి జిల్లా నుంచి జెడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు ఆధ్వర్యంలో జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు శుక్రవారం ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. జెడ్పీ సీఈవో గోవింద్‌నాయక్ జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. డీపీవో జయసుధ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే

మాక్లూర్: తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామంలో శుక్రవారం ఆయన కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందన్నారు. కేసీఆర్‌ను భూస్థాపితం చేయటానికి తెలంగాణ ప్రజలు కంకణం కట్టుకున్నారన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులకు ఎన్నికల ప్రణాళికపై సూచనలు, సలహాలు చేశారు. మండల అధ్యక్షుడు రవి ప్రకాష్, నాయకులు పోశెట్టి, గంగాధర్‌గౌడ్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి





మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు.. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఎన్‌ఎంలు

ఖలీల్‌వాడి: కాంట్రాక్ట్ సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు.నగరంలోని ధర్నాచౌక్‌లో ఏఎన్‌ఎంలు చేపట్టిన సమ్మె శుక్రవారం 18వ రోజుకు చేరింది. ఈసందర్భంగా సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి, మట్లాడారు. సీఎం కేసీఆర్ గతంలో రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయకుండా కొత్తగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఏఎన్ఎంల సమస్యను పరిష్కరించాలన్నారు. సంఘ ప్రతినిధులు గంగజమున, సరోజ, అనిత, సావిత్రి, సంగీత, కవిత పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా..

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెకండ్ ఏఎన్‌ఎంలు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి ఓమయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భారతమ్మ మాట్లాడుతూ.. సమ్మె చేస్తున్న వారికి అధికారులు షోకాజ్ నోటీసులు ఇచ్చి ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. ప్రభుత్వం స్పందించి ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ నాయకులు కళావతి, భాగ్యలక్ష్మి, సుజాత, సరస్వతి, శశికళ, వనజ, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

రైల్వేగేట్‌ను తరచూ మూయడం సరికాదు



రైల్వేగేట్ వద్ద ధర్నా చేస్తున్న రైల్వేగేట్ పరిరక్షణ సమితి సభ్యులు

ఖలీల్‌వాడి: నగరంలోని పాతగంజ్‌లోగల రైల్వేగేట్‌ను అకారణంగా తరచూ మూసివేయడం సరికాదని మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గద్దం భక్తవత్సలంనాయుడు(ఢిల్లీ)పేర్కొన్నారు. రైల్వేగేట్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వేగేట్ వద్ద నిర్వహించిన ధర్నాకునాయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ప్రజలను ఇబ్బందులు పెట్టేవిధంగా రైల్వే అధికారులు గాంధీగంజ్, శ్రద్ధానంద్‌గంజ్‌ల మధ్య గల రైల్వేగేట్‌ను తరచూ మూసివేస్తున్నారన్నారు. రైళ్ల రాకపోకల సమయంలో కాకుండా మిగిత సమయంలో కూడా గేట్‌ను మూసివేయడం సరికాదన్నారు. దీంతో వ్యాపారులు, కూలీలు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైల్వే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. సమితి ప్రతినిధులు సాయికుమార్, అశోక్, అనిల్, బాబు ఉన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం



నిధుల ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న ఎమ్మెల్యే

డిచ్‌పల్లి: సంక్షేమంలో అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ సమ న్యాయం చేస్తున్నాడని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం ఆయన వివిధ మండలాలకు చెందిన కుల సంఘాల సభ్యులకు ఎస్‌డీఎఫ్ నిధుల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాల వారికి సహాయం చేస్తుందన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, స్థానిక కుల సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

పశువులకు టీకాలు



సిరికొండ: మండలంలోని రావుట్ల గ్రామంలో పశువులకు శుక్రవారం ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలనుమండల పశుసంవర్ధక శాఖ అధికారి బాబు రావు వేశారు. వీడీసీ చైర్మన్ రమేష్‌గౌడ్, సిబ్బంది చంద్రశేఖర్, సతీష్, మమత,రైతులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,150	వెండి (కిలో)	78,500
22 క్యారెట్స్	56,340	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	25	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	15	30	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	16	30
బీర్నీసుకాయ	30	50	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	30	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	30	50			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: ఖుషి - 10.05, 1.15, 4.25, 7.40, 10.30(రాత్రి)
- స్క్రీన్-2: బెదురులంక (తెలుగు) - 10.20; గుడుంబా శంకర్(తెలుగు)-1.30; ది ఈక్వలైజర్-3(ఇంగ్లీష్)- 4.30,10.30; బాయ్స్ హాస్టల్(తెలుగు)- 7.30
- స్క్రీన్-3: ప్రేమ దేశపు యువత -10.30; జైలర్(తెలుగు)-1.20,7.30; బెదురులంక-2012(తెలుగు)- 4.35, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: ఖుషి (తెలుగు) - 12.00, 3.25, 6.50, 10.15 (రా)
- స్క్రీన్-2: గదర్-2(హిందీ)- 11.00,2.30; ఖుషి(తెలుగు)- 6.05 9.30
- స్క్రీన్-3: జైలర్ (తెలుగు) - 10.35, 7.00; ది ఈక్వలైజర్-3(ఇంగ్లీష్)- 2.00; ది టీనేజ్‌మాట్-2డీ(ఇంగ్లీష్)-4.35; బెదురులంక-2012(తెలుగు)- 10.25
- స్క్రీన్-4: బాయ్స్ హాస్టల్(తెలుగు)- 1.30; ఆల్(తెలుగు)-4.35; డ్రీమ్ గర్ల్-2 (హిందీ) - 7.30; గదర్-2 (హిందీ) - 10.30

దేవి	ఖుషి
నటరాజ్	బెదురులంక (తెలుగు)
లలితామహల్	గుడుంబా శంకర్(తెలుగు)
విజయ్	జైలర్(తెలుగు)